**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 3 జనవరి 2025 పేజీలు : 4 వెల : 2.00


## తెలంగాణలో బీసీల లెక్క తేలింది




తెలంగాణ జనాభాలో బీసీల లెక్క తేలింది. మొత్తం జనాభాలో 55.85శాతం ఉన్నారని కులగణన సర్వేలో తేలింది. 42 శాతం హిందూ మతానికి చెందిన బీసీలు, 13.85 శాతం మంది మైనారిటీ ,ఇతరులు ఉన్నారు. 1450-1500పేజీలతో సర్వే నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఇవ్వనుంది ప్లానింగ్ కమిషన్. స్థానిక ఎన్నికల నిర్వహణకు వడివడిగా అడుగులేస్తున్న రాష్ట్ర సర్కారు.. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తేల్చేందుకు సిద్ధమైంది. ఫిబ్రవరి 2న మధ్యాహ్నం కేబినెట్? సబ్? కమిటీ ముందుకు కులగణన రిపోర్ట్? రానుంది. ప్లానింగ్? కమిషన్?అందించే ఈ నివేదికపై సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆది, సోమవారాల్లో చర్చ జరుగుతుంది. ఫిబ్రవరి 5న రాష్ట్ర కేబినెట్?లో చర్చించి ఆమోదిస్తారు. అదే రోజు మధ్యాహ్నం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమై కులగణన తోపాటు ఎస్సీ వర్గీకరణ నివేదికపైనా చర్చించనుంది. బీసీ రిజర్వేషన్లపై తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్న ప్రభుత్వం, ఎస్సీ వర్గీకరణపైనా ప్రకటన చేయనున్నట్టు తెలిసింది.

## హైదరాబాద్ ఉప్పల్ లో భారీ అగ్ని ప్రమాదం




హైదరాబాద్ ఉప్పల్?లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఉప్పల్ భగయత్ శిల్పారామం వద్ద మూర్తి కంఫర్ట్ ప్రైవేట్ లిమిటెడ్?లో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. అగ్నిమాపక సిబ్బందికి స్థానికులు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పుతున్నారు. పత్తి, ఫోంకి సంబంధించిన పరుపులు, దిండ్లు, ఇతర మృదువైన వస్తువులు మంటలకు ఆహుతి అయ్యాయి. అగ్ని ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది. ఉప్పల్ ప్రాంతంలో తరచూ అగ్ని ప్రమాదాలు జరుగుతుండటం స్థానికులను కలవరపాటుకు గురిచేస్తుంది. ఉప్పల్?లోని శ్రీ భాగ్య రెస్టారెంట్ అండ్ బార్?లో డిసెంబర్ 2024లో అగ్ని ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు ఎగసి పడ్డాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఆ సమయంలో రెస్టారెంట్?లో గానీ, బార్?లో గానీ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సిటీలో వరుసగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్నా నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారు. సిటీలోని జీడిమెట్ల, సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరు ఇండస్ట్రియల్ ఏరియాతో పాటు జిన్నారం, గుమ్మడిదల ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అగ్ని ప్రమాదాలతో ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోంది. సరైన సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోకపోవడంతో తరచూ రియాక్టర్లు పేలడం, షార్ట్ సర్క్యూట్స్ వంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో కార్మికులు ప్రాణాలు పోతున్నాయి. ప్రమాదం నుంచి బయటపడినవారు గాయాలపాలవుతున్నారు.

## కుంభమేళాకు 20 రోజుల్లో 33 కోట్ల మంది...



144 ఏళ్ల తర్వాత జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తుల తాకిడి భారీగా పెరుగుతోంది. కోట్లాది మంది భక్తులు నిత్యం.. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభ్‌నగర్ గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే చోట త్రివేణి సంగమంలో కోట్లాది మంది భక్తులు నిత్యం పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జనవరి 13వ తేదీన ప్రారంభమైన మహా కుంభమేళాకు గత 20 రోజుల్లో ఏకంగా 33.6 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు.. శనివారం రోజున 2.5 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే సోమవారం.. వసంత పంచమి సందర్భంగా 4 నుంచి 6 కోట్ల మంది భక్తులు మహా కుంభమేళాకు వస్తారని అంచనా వేస్తున్నారు. ఇక ఇటీవలె మౌని అమావాస్య సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటన నేపథ్యంలో యూపీ సర్కార్ పటిష్ఠ చర్యలు తీసుకుంటోంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. ఎలాంటి చిన్న తప్పిదాలకు కూడా తావులేకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అధికారులను ఇప్పటికే ఆదేశించిన యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం.. సీనియర్ ఐఏఎస్ అధికారులను రంగంలోకి దింపింది. జనవరి 13వ తేదీన కుంభమేళా ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 1వ తేదీ వరకు సుమారు 33 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం అంచనా వేస్తోంది. శనివారం నాడు 2.15 కోట్ల మంది రాగా.. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల వరకే.. 90 లక్షల మంది స్నానాలు చేసినట్లు తెలిపింది. మరోవైపు.. మహా కుంభమేళాకు వచ్చే సెలబ్రిటీలు కూడా భారీగా వస్తున్నారు. పలు రంగాలకు చెందిన ప్రముఖులు ఇప్పటికే కుంభమేళాకు వచ్చివెళ్లారు. ఇక ఈనెల 5వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించనున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని రాక కోసం యూపీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటీవల ఒక్కరోజే కోట్లాది మంది ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాలు చేసేందుకు రావడంతో సెక్టార్ 2లో జరిగిన తొక్కిసలాటలో 30 మంది చనిపోయిన నేపథ్యంలో భారీగా వస్తున్న భక్తుల రద్దీని నియంత్రించడంపై అధికారులు మరింత దృష్టి సారించారు. ఈ క్రమంలోనే 2019లో అర్ధ కుంభమేళా సమయంలో అక్కడ పనిచేసిన ఐఏఎస్ అధికారులు అశీష్ గోయల్, భానుచంద్ర గోస్వామిలను రంగంలోకి దించారు. కుంభమేళా అధికారి విజయ్ కిరణ్ ఆనంద్‌తో కలిసి వారిద్దరు పని చేయనున్నారు. మరోవైపు.. అడిషనల్ డీజీపీ భాను భాస్కర్ కూడా భక్తుల రద్దీ నియంత్రణ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. కుంభమేళా సందర్భంగా వచ్చే సంక్రాంతి, మౌని అమావాస్య, వసంత పంచమిలను పవిత్రమైన రోజులుగా భావిస్తారు. వీటితోపాటు ఫిబ్రవరి 12వ తేదీన మాఘ పూర్ణిమ, ఫిబ్రవరి 26వ తేదీన మహా శివరాత్రి పండగ సందర్భంగా అమృత స్నానం ఆచరించేందుకు కోట్లాది మంది భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## బాసరలో భక్తుల రద్దీ వేలాదిగా అక్షరాభ్యాసాలు



తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో భక్తుల రద్దీ నెలకొంది. వసంత పంచమి సందర్భంగా సరస్వతి అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం కూడా కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు జ్ఞానసరస్వతి అమ్మవారి దర్శనానికి తరలివచ్చారు. తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించేందుకు వేలాదిగా భక్తులు వస్తున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక క్యూ లైన్లు, అక్షరాభ్యాస టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. దాదాపు 300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## తెలంగాణ గురుకులాల్లో ప్రవేశాలు
## దరఖాస్తుల గడువు పొడిగింపు



తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. అయితే ఈ గడువును ఫిబ్రవరి 6వ తేదీ వరకు పొడిగించారు. ఉమ్మడి ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహించనున్నారు. తెలంగాణ గురుకులాల్లో 5వ తరగతిలో అడ్మిషన్లకు ప్రాసెస్ కొనసాగుతోంది. 2025-26 విద్యాసంవత్సరానికి గాను ఉమ్మడి పరీక్ష నిర్వహించనున్నారు. ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణ కూడా కొనసాగుతోంది. అయితే ఫిబ్రవరి 1వ తేదీనే ఈ గడువు ముగిసింది. దీంతో అధికారులు తాజాగా అప్ డేట్ ఇచ్చారు. ఈ గడువును ఫిబ్రవరి 6వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రకటించారు. ఈలోపే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలంటూ సూచించారు. అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలబాలికలు ఫిబ్రవరి 6వ తేదీలోకా ఆన్ లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. 5వ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహించనున్నారు. దరఖాస్తు ఫీజు కోసం రూ. 100 చెల్లించాల్సి ఉంటుంది. అభ్యర్థులు వారి అర్హతలను పరిశీలించుకుని ఫిబ్రవరి 6వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి. ఆన్ లైన్ లో రూ. 100 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఒక ఫోన్ నెంబర్ తో ఒక దరఖాస్తు మాత్రమే చేసుకోవచ్చు. మరో దరఖాస్తు చేసుకునేందుకు వీలుండదు. అభ్యర్థికి బదులుగా వేరేవారి ఫోటోలు పెట్టి దరఖాస్తు చేస్తే అలాంటి వారిపై సెక్షన్ 416 ఆఫ్ ఐపీసీ 1860 ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటారు. విద్యార్థుల ఎంపికకు ఉమ్మడి జిల్లా ఒక యూనిట్ గా తీసుకుంటారు. అర్హులైన అభ్యర్థులకు ప్రవేశపరీక్షలో ప్రతిభ రిజర్వేషన్ ఆధారంగా సీటు కేటాయిస్తారు. అన్ని జిల్లాల్లో ఎంపిక చేసిన కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అభ్యర్థికి మరింత సమాచారం అవసరం అయితే లేదా వారికి ఏదైనా సమస్య ఉంటే వారు. 040 23120431 నెంబర్లను సంప్రదించవచ్చు.

## లక్షల డప్పులు వేల గొంతులు గోడ పత్రిక ఆవిష్కరణ



**జహీరాబాద్, ఫిబ్రవరి 2 (మన వార్తా):** ఫిబ్రవరి 7 న జరిగే లక్ష డప్పులు వేల గొంతులు గోడ పత్రిక ఆవిష్కరించారు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిధి పాస్తాపూర్ లో గల బాబు జగ్జీవన్ రాం విగ్రహం వద్ద మహాజన సోషలిస్ట్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించిన గోడ పత్రికా కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ మాదిగ, ఎంఈఎస్ అధ్యక్షులు రాంచందర్, మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జైరాజ్ మాదిగ, ఎంజెఎఫ్ నాయకులు ఎం రత్నం, ఎంఎస్పి నాయకులు పద్మారావు, ఇతర నాయకులు సుకుమార్, జనార్ధన్, సునీల్, బబ్లూ, రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. డప్పుల ను బహుకరించిన వారిలో కె మానయ్య గౌడ్, నామ రవి కిరణ్ వైశ్య (నామ సుభద్రమ్మ ట్రస్ట్ ), ప్రవీణ్ కుమార్ లింగాయత్, బి ప్రకాష్ రితిన్స్ అకాడమీ, ఎం యిర్మీయా పాస్టర్స్ కాలనీ అధ్యక్షులు, అల్లూరి వంశీరాజ్ దిశా మెంబెర్ బెన్నీ లు ఉన్నట్లు అబ్రహం తెలిపారు.

## ఘనంగా లయన్స్ క్లబ్ రీజియన్ సమావేశం




**-లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం ం తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి...**

**గజ్వేల్ ఫిబ్రవరి 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ 320 డీ రీజియన్ సమావేశం ఏర్పాటు చేశారు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన లయన్స్ క్లబ్ సభ్యులకు సన్మానం చేశారు అలాగే వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వారిని ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపిక అందజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, డిస్టిక్ 320 డీ గవర్నర్ నగేష్ పంపాటి, లయన్స్ క్లబ్ ప్రముఖులు మాట్లాడుతూ, లయన్ గోలి సంతోష్ సేవలు అభినందనీయమని, వ్యాపారంలో రాణిస్తూ సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రీజియన్ చైర్మన్ గా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రీజియన్ సమావేశం ఘనంగా నిర్వహించడం అభినందనీయమని సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు,పుర ప్రముఖులు,మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాణిక్ ప్రభు పాఠశాలలో వసంత పంచమి అక్షరాభ్యాసం




**జహీరాబాద్, ఫిబ్రవరి 2 (మన వార్తా):** జహీరాబాద్ పట్టణం శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో వసంత పంచమి అక్షరాభ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో షటబ్రహ్మ శ్రీశ్రీశ్రీ 108 శివయోగి శివాచార్య మహాస్వామి ముఖ్య అతిథిగా, వక్తగా లెక్చరర్ మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల 16 మందితో ప్రారంభమై నేడు 400 మంది పై చిలుకు విద్యార్థులు ఉండడం మాణిక్ ప్రభు పాఠశాల నివాహకులైన వెంకటయ్య గొప్పతనం అన్నారు. సంస్కారం, సంస్కృతి ప్రతిభంబిస్తూ విద్యను అందించడం అభినందనీయమని అన్నారు. వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం విద్యాభ్యాసం మొదలుపెడితే ఉన్నత విద్యావంతులు అవుతారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు సోమా అనిల్ పలకలను బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య మాట్లాడుతూ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమానికి సుమారుగా 100 మంది చేత అక్షర శ్రీకర కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు ఎంపల్లి మల్లికార్జున్, ఉపాధ్యాయ బృందం, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## 7న హైదరాబాదులో "లక్ష డప్పుల వేల గొంతులు"



**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు..**

**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 02 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం రోజు ఎమ్మార్పీఎస్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరుగు లక్షల డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శనతో ఎస్సీల వర్గీకరణ చేయకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వనికి మరియు ప్రపంచానికి లక్ష డప్పుల మహా ప్రదర్శనతో మాదిగల ఆవేదన ప్రపంచానికి చూపిస్తాం మాదిగల ఆవేదన తెలిసేలా చేస్తామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ అన్నారు. ఫిబ్రవరి 7న జరుగు లక్షల డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంద రాజు మాట్లాడుతూ ఆగస్టు ఒకటిన ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి ఐదు నెలలు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తినట్టు మాలలకు తలొగ్గి వర్గీకరణ చేయకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్నాడని దీన్ని వ్యతిరేకిస్తూ ఎస్సీల వర్గీకరణ చేయకుంటే రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగల ఆవేదన ఏంటో చూపిస్తామని ఆయన అన్నారు ఫిబ్రవరి 7 లోగా వర్గీకరణ అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాదిగలు మరో పోరాటానికి సిద్ధమవుతారని హెచ్చరించారు వర్గీకరణ అమలు కోసం మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న మాదిగల సాంస్కృతిక ఆయుధమైన డప్పు ప్రదర్శనతో తమ ఆవేదన ఆగ్రహం ఏంటో ప్రభుత్వానికి తెలిసేలా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మండల అధ్యక్షులు తడకపల్లి భూమయ్య ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పట్నం మహేందర్ మాదిగ కాసుపాక సురేష్ మాదిగ సీనియర్ నాయకులు రాగటి దేవదాస్,పశువుల వెంకటి,బడుగు లింగం,శంకర్,రాగటి రమేష్,సోమరంపేట ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎర్ర రాజలింగం,జంగంరెడ్డిపల్లి అధ్యక్షులు తడకపల్లి రాములు,రడం,బాబు,కాసుపాక రమేష్,కాసుపాక శ్రీకాంత్ మాదిగ కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం..



**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 02 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004 2005 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరికి ఒకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని చదివిన బడి పరిసరాలని చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈ రోజున వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులకు విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులను శాలువా మెమొంటోలతో సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు దాదాపు 20 ఏళ్ల తర్వాత అందరు కలుసుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.

## వేములవాడ మున్నూరు కాపు నిత్యన్నదాన ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకలు....



**వేములవాడ ఫిబ్రవరి 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలోని శ్రీ రాజ రాజేశ్వరీ మున్నూరు కాపు నిత్యాన్నదాన చారిటబుల్ ట్రస్ట్ 12 వ వార్షికోత్సవం శుభాకాంక్షలు ఘనంగా జరిగాయి. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ఆధ్వర్యంలో 12 వ వార్షకోత్సవం వేడుకలు సందర్భంగా శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు (కాపు)కుల బాంధవులందరి సహకారం తో నిర్మాణం పూర్తి చేసి 12 సం!!క్రితం టూరిజం మినిస్టర్ మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా నిత్యాన్న సత్రం ప్రారంభించడం జరిగిందన్నారు. ఆ తర్వాత త్రిదండి శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి వారి చేతుల మీదుగా అన్నదాన సత్రం ప్రారంభించడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి ఆశీర్వాదంతో వేములవాడ దేవాలయమునకు వచ్చేవారికి, మరియు కుల బాంధవులకు వసతి మరియు బోజన సౌకర్యం కల్పించడం జరుగు చుండెను. దీనికి ట్రస్టు సభ్యులు,ట్రస్టు డైరెక్టర్లు అందరి సహకారం తో పనిచేయడం జరుగుచున్నది. ఇంకను రాబోవు రోజుల్లో సత్రం వెనుక భాగంలో 30 రూములు స్లాబు వేసి యుండెను. ఇంకను బ్యాలెన్స్ పని మిగిలి పోయి 10 సం గడిచినది. నేను తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు అందుకున్న ,తరువాత నిర్మాణంలో ఉన్న 30 రూముల పనిని పూర్తి చేయలేక పోయాము. కానీ ఈ సం!!లో 24 మంది ట్రస్టు సభ్యులు కలిసి 13 వ వార్షికోత్సవం వరకు పనిని పూర్తి చేయగలమని ఈ రోజు బాధ్యతలు తీసుకున్నాము. వచ్చే ఏడాది వరకు ప్రజా ప్రతునిధులందరిని ఆహ్వానించి ఘనంగా జరుపుకోవాలని ,దానికోసం అందరం బాధ్యతతో పని చేసి , నిర్మాణం పనులను పూర్తి చేద్దాం. సమావేశంలో పాల్గొన్నవారు కూరగాయల మల్లేశం, కూరగాయల కొమురయ్య,బోందిల నర్సయ్య,అయిలివెని నర్సయ్య,చింతపంటి భూమయ్య,వైద రాజమఎల్లయ్య,కటకం పెంటయ్యా,ఈసంవెల్లి వెంకటేశ్వర్లు,బండి కుమారస్వామి,బొమ్మ రాధా కృష్ణ,కొండ కనుకైయ్య,మారం కుమార్నా,మాల పోచెట్టి లు పాల్గొన్నారు..

## విశ్వబ్రాహ్మణ నేతల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా బీసీ నేత పొలాస నరేందర్ కు ఘనసత్కారం



**-విశ్వబ్రాహ్మణ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరిన పొలాస...**

**వేములవాడ ఫిబ్రవరి 02 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ని సన్మానించిన రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల సమైఖ్య నేతలు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల సమైఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తొగిటీ సాధానందాచారి మరియు రాష్ట్ర నేతలు తాడురి గంగయ్య, పొలాస శేఖర్, శ్రీపాద లింబాద్రి, దూరిషెట్టి నాగరాజు తదితరులు ఈ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించినారు. తదుపరి రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు తొగిటి సదానందాచారి మరియు వారి కార్యవర్గం విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎదుర్కొంటున్న సమస్యలను బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ వివరించారు. విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా నిధులు మంజూరు చేయడం లేదని,గత కొన్ని సంవ్సరాల నుండి రుణాల కొరకు దరఖాస్తులు చేసుకున్న వారికి ,బడ్జెట్ కేటాయింపులు జరుగక రుణాలు మంజూరు కావడం లేదని సహకార సంఘాల సమాఖ్య నేతలు వాపోయారు. విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించాలని, అందుకు బీసీ సాధికారిత సంఘం కృషి చేయాలన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ, విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయుటకు గాను బీసీ సాధికారిత సంఘం కృషి చేస్తుందని, విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల కొరకు ఏర్పాటు చేసిన ఫెడరేషన్ కు తగినన్ని నిధులు మంజూరు చేయుటకు రాష్ట్ర స్థాయిలో కూడ బీసీ సాధికారిత సంఘం కృషి చేస్తుందని నరేందర్ అన్నారు.

## మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్




**-మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయండి....**

**-ఈనెల 9న వేములవాడలో మహాసభ....**

**-వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్....**

**వేములవాడ ఫిబ్రవరి 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ జే హెచ్ 143 మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ లు పిలుపునిచ్చారు. ఈనెల 9న వేములవాడ పట్టణంలోని మహాదేవ్ కళ్యాణ మండపంలో మహాసభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతులమీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు చెందిన జర్నలిస్టులు మహాసభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మహాసభకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తాహెర్ పాషా, రేగుల రాంప్రసాద్, కొలిపాక నర్సయ్య, తీగల మల్లికార్జున్, కనకారెడ్డి, పాశం భాస్కర్ రెడ్డి, జిల్లా రమేష్, కొత్వాల్ శ్రీనివాస్, మహమ్మద్ అజీమ్, కమలాకర్, షేక్ రియాజ్, దేవరాజు, బుర్ర సందీప్, ప్రదీప్, దుర్గం పరశురాం, అబ్బగోని రవీందర్, ప్రవీణ్, సయ్యద్ ఫహద్ పాషా, కోడం గంగాధర్, శ్రీకాంత్, ముషాహిద్, ఇమ్రాన్, షబ్బీర్, జునైద్, జబ్బర్,నాగరాజు, గంగాధర్, హరీష్ ,షోయబ్, శ్యామ్ ,లతోపాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టల్స్ లో నూతన మెనూ అమలు చెయ్యకపోతే ఆందోళన చేస్తాం



**– యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్..**

**కమలాపూర్ ఫిబ్రవరి 03 (మనవార్త ప్రతినిధి)** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్స్ లో నాణ్యమైన భోజనం అందించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ( యుఎస్ఎఫ్ఐ ) జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన మెనూ విద్యార్థుల సంక్షేమం పై కమలాపూర్ బీసీ బాయ్స్ హాస్టల్ ను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నూతన మెనూ అమలు చేస్తూ విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందించాలని ప్రకటన చేసినప్పటికి కేవలం పత్రికల్లో చూడడానికి మాత్రమే కనబడుతుంది కానీ విద్యార్థులకు నూతన మేము అమలు చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడి భోజనం పరిశీలన చేసి వారితో కలిసి భోజనం చేశారు.ఒక విద్యార్థికి కేవలం 50 గ్రాముల మటన్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం చేసిందని ఒక విద్యార్థికి 50 గ్రాముల మటన్ ఏ విధంగా సరిపోతుందని ప్రశ్నించారు. దీనిని ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి విద్యార్థులకు సరిపడా మటన్ లేదా చికెన్ గాని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు చలికాలంలో పూర్తిస్థాయిలో దుప్పట్లు అలాగే దోమతెరలు ప్రభుత్వం అకాడమిక్ ఇయర్ ప్లానింగ్ ముందుగానే అందించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా నూతన మెనూ అమలు చేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ రాకేష్ మహేష్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరన్న పై అభిమానం చాటుకున్న ఓదెల నరేష్



తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరన్నను మర్యాదపూర్వకంగా కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి పట్టు వస్త్రంతో సన్మానించి లడ్డు ప్రసాదం అందించిన నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్ కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ ఆదివారం రోజున కరీంనగర్ వచ్చిన శుభ సందర్భంగా వారి మీద ప్రేమ అభిమానంతో శ్రీ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి పట్టు వస్త్రంతో సన్మానించి లడ్డు ప్రసాదం అందించిన వికలాంగుడు ఓదెల నరేష్ నరేష్ డిగ్రీ ఐటిఐ వరకు చదువుకున్నాడు 2016 నుండి ఇప్పటివరకు అనేక రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నానని కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్నకు విన్నవించుకున్నాడు. 2011 నుండి అనేక రకాల పోటీ పరీక్షలు రాసిన ఎనాడు విజయం దక్కలేదని కన్నీరు అయ్యాడు ఈ నిరుపేద వికలాంగుడికి ఏదైనా చిన్న ఉద్యోగం కల్పించాలని కార్పొరేషన్ చైర్మన్ విన్నవించుకున్నారు.వేములవాడ రాజన్న ఆశీర్వాదంతో ముత్తినేని వీరన్న ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్న ఓదెల నరేష్.

## అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా సాగరం జన్మదిన వేడుకలు




**వేములవాడ ఫిబ్రవరి 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ వేములవాడ పట్టణ అధ్యక్షులు సాగరం త్రినాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం భక్తులకు, యాచకులకు స్వీట్లు పంపిణీ చేసి, వేములవాడ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా త్రినాథ్ మాట్లాడుతూ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సాగరం వెంకటస్వామి అందిస్తున్న సేవలు కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. కష్ట కాలంలో పార్టీ వెన్నంటే ఉండి గెలుపు దిశగా నడిపించారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో వారు మరిన్ని పదవులు అధిరోహించాలని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో వారు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు నాగుల రాము గౌడ్, నేరెళ్ల శ్రీధర్, మల్లేష్, బబ్లు, అరుణ్ తేజ చారి, బొజ్జ భారతి, సాగర్, వరప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వంగపల్లి అంజయ్య స్వామికి ఘన సన్మానం




**గజ్వేల్ ఫిబ్రవరి 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ ఆధ్వర్యంలో రీజియన్ సమావేశం ఏర్పాటు చేసి వివిధ సేవా రంగాలలో సేవ చేస్తున్న పలువురికి సన్మానం చేసి జ్ఞాపక అందజేశారు అందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం దేవస్థానం అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి జ్ఞాపక అందజేశారు ఈ సందర్భంగా లయన్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ మాట్లాడుతూ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సేవలు అభినందనీయమని ప్రజలను భక్తి మార్గం వైపు పయనించే విధంగా పనిచేస్తూ ప్రతి మంగళవారం మహా అన్నప్రసాదం అందజేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు మల్లేశం గౌడ్, లయన్ ఎల్లంరాజు, లయన్ శ్రీధర్, విశ్వేశ్వరరావు, కైలాస ప్రశాంత్,రాము, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్ర సన్మాన సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్




**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**తన కవిత్వాలతో ఆలేరు నియోజకవర్గానికే ప్రత్యేక వన్నెతెచ్చిన డాక్టర్ లింగంపల్లి రామచంద్ర ను ఆదర్శంగా తీసుకొని యువ కవులు ముందుకు సాగాలని విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నాడు డాక్టర్ లింగంపల్లి రామచంద్ర 80 వసంతాలు పూర్తి చేసిన సందర్భంగా పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ లింగంపల్లి రామచంద్రను సన్మానించిన అనంతరం మాట్లాడుతూ తన కవిత్వాలతో ఎంతోమందిని కవిత్వాల వైపు మళ్ళించిన ఆయన కవిత్వాల గొప్పతనాన్ని వివరించారు. డాక్టర్ లింగంపల్లి రామచంద్ర నిండు నూరేళ్లు జీవించి మరంతో మంది యువకులకు తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు లింగంపల్లి రామచంద్రయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభిమానం చాటుకున్న నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్



**–సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి వేములవాడ రాజన్న లడ్డు ప్రసాదం అందించిన ఓదెల నరేష్....**

**వేములవాడ ఫిబ్రవరి 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ ఆదివారం రోజున సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని కరీంనగర్ కళాభారతి లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి వేములవాడ రాజన్న లడ్డు ప్రసాదం అందించిన ఒక మధ్యతరగతి వికలాంగుడు ఓదెల నరేష్ ఇతను 2016 నుండి అనేక రకాల సేవా కార్యక్రమాలు చేసుకున్నామని నరేందర్ రెడ్డి కి విన్నవించుకున్నారు. 2011 నుండి అనేక రకాల పోటీ పరీక్షలు రాసిన కానీ ఎనాడు విజయం దక్కలేదన్నారు.నరేందర్ రెడ్డి దయచేసి వికలాంగుల కోటాలో తనకు ఉద్యోగం కల్పించాలని ఉద్యోగం వస్తే మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న వికలాంగుడు ఓదెల నరేష్.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**గజ్వేల్ ఫిబ్రవరి 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన పరికి సుమన్ అనే యువకుడు ఇటీవల కుటుంబ సమస్యలతో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నారు అతని కుటుంబ పరిస్థితులు బాగు లేకపోవడంతో తనతో పాటు చదువుకున్న స్నేహితులంతా కలిసి ఆదివారం మృతుని కుటుంబాని పరమర్శించి తన పదవ తరగతి పూర్వపు విద్యార్థులు 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనతో చదువుకున్న తన స్నేహితుడు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు తన కుటుంబానికి ఎల్లప్పుడూ చేదోడువాదారుగా ఉంటామని పేర్కొన్నారు ప్రభుత్వం సైతం సుమన్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు ఎల్కంటి సురేష్, పిట్ల నరేష్, పుల్లా సతీష్, బాకీ కృష్ణ, వాసరి రాజు, డాకీరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పిట్ల రాము, రాచమల్ల సుధాకర్, టంగుటూరి బాలరాజ్, దప్పు కరుణాకర్ లు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల్లో సత్తా చాటిన ఇల్లంతకుంట జట్టు..




**–స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు..**

**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 02 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే క్రికెట్ కప్ టోర్నమెంట్ నిర్వహించిన సందర్భంగా శనివారం రోజున ఫైనల్ క్రికెట్ పోటీలలో ప్రథమ స్థానంలో "ఇల్లంతకుంట".ద్వితీయ స్థానంలో "బెజ్జంకి జట్టు" నిలువుగా.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కమ్మంపల్లి సత్యనారాయణ పాల్గొని బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడద్దన్నారు యువకులు క్రీడల్లో గెలుపోటములకు సమానంగా స్వీకరించాలని క్రీడలతోపాటు విద్య శ్రద్ధ చూపించాలని సూచించారు.క్రీడాకారులకు సమాజంలో సమున్నతమైన స్థానం లభిస్తుందని పేర్కొన్నారు.అనంతరం స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత వ్యసనాలకు బానిసలుగా మారకుండా ఆటలపై దృష్టి నిలపాలన్నారు.యువతలో మార్పు కోసమే క్రికెట్ పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ప్రభుత్వం ఆటలను ప్రోత్సహించడమే కాకుండా క్రీడాకారులను గౌరవిస్తుందన్నారు.మండల కేంద్రంలో క్రీడాకారులు అనేక ఇబ్బందులు గతంలో ఎదుర్కొన్నారని,వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా నని తెలిపారు.గ్రంథాలయానికి వెళ్లడం అలవాటుగా మార్చుకోవాలని,ఎన్నికల కోడ్ ఉన్నందున హామీలు ఇవ్వడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు,యువజన సంఘాల అధ్యక్షుడు ఉప్పల అమరేందర్,మాజీ ఎంపీపీ అయిలయ్య,మాజీ ప్యాక్స్ చైర్మన్ ఐరెడ్డి మహేందర్రెడ్డి,నాయకులు అంతగిరి వినయ్ కుమార్,పసుల వెంకటి, కూనబోయిన బాలరాజు,అంతగిరి బాలపోచయ్య,ఒగ్గు రమేష్,గొడుగు నరసయ్య,ప్రసాద్,కాసుపాక శంకర్,చిట్టి ప్రదీప్రెడ్డి,మామిడి నరేష్,మచ్చ రాజేశం,కాసుపాక రమేష్,మండల ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పొత్నక్ రోజా దశదినకర్మకు హాజరైన మంత్రి పొన్నాం రాష్ట్ర అధ్యక్షులు మహేష్ విప్ బీర్ల



**–రోజా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి విప్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ , పీసీసీ కార్యదర్శి పొత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి రోజా అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం రోజు భువనగిరి పట్టణంలోని వైయస్సార్ గార్డెన్స్ లో నిర్వహించిన శాంతి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొత్నక్ రోజా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పొత్నక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## పేద కుటుంబనికి ఆర్థిక సాయం చేసిన వల్లపు రెడ్డి రామ్ రెడ్డి



**ధర్మసాగర్ మండలం ఫిబ్రవరి02(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఎలుకుర్తి గ్రామానికి చెందిన కేతిరి వెంకటయ్య కుమార్తె ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోలేక చనిపోవడం జరిగింది, దుఃఖం శ్లోకంలో ఉన్న వెంకటయ్య మనుమరాలు వెన్నెల చదువు లో ముందుకు సాగుతున్న క్షణంలో ఇలా జరగడం బాధాకరం అని, ఆర్థికంగా వెనుకబడి ఉన్న విషయం, తెలుసుకొని మాజీ పిఏసిఎస్సి చైర్మన్ యధా కుమార స్వామి ని అడిగి తెలుసుకొని ఆ కుటుంనికి వెంటనే ఆర్థిక సహాయం ఇవ్వాలని తెలియజేసారు.వెంటనే వల్లపు రెడ్డి రామ్ రెడ్డి స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగింది, వెంకటయ్య కుటుంబ సభ్యులు రామ్ రెడ్డి అన్న కి ధన్యవాదాలు తెలియ జేశారు.గ్రామ ప్రజలు ,నాయకులు రామన్న యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మృతుడు ఫరీద్ కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



**ఫిబ్రవరి 2 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని 7వ వార్డు జామమజీద్ కాలనీ కి చెందిన నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన షేక్ ఫరీద్ అనారోగ్యంతో మరణించడంజరిగింది.మృతుడు షేక్ ఫరీద్ గురించి దారమోని గణేష్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ం% బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో ఫరీద్ కుటుంబానికి 3000/- ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కనుక సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భగత్ సింగ్ ,బిఆర్ఎస్ పార్టీ 7వ వార్డు అధ్యక్షుడు మూర్తి ,మాజీ ఉప సర్పంచ్ శ్రీను నాయక్ , తెలంగాణ జాగృతి ఉపాధ్యక్షుడు షకీల్, హనుమంత నాయక్, సాదిక్ , జాహెద్ ,షేక్ బాబా,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం



**కల్వకుర్తి. ఫిబ్రవరి 2 మన వార్త ప్రతినిధి**

**-40000 ఎల్ ఓ సి కాపీని అందించిన సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్..**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో సంజా పూర్ గ్రామానికి చెందిన దొడ్ల పర్వతాలు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మరియు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి పేదల పెన్నిధి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి ద్వారా 40,000/- రూపాయలను మంజూరు చేశారు. అట్టి ఎల్ ఓ సి కాపీని బాధితునికి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న రాంరెడ్డి చిత్తారి శీను లక్ష్మయ్య ఆంజనేయులు అల్లాజి యాదయ్య జంగయ్య హుస్సేన్ తిరుపతి శివ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా మిత్ర ఫౌండేషన్ సభ్యుల ఆర్థిక సహాయాలు



**ఫిబ్రవరి 2 మన వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణం లోని హనుమాన్ నగర్ కి చెందిన షేక్ ఫరీద్ అనే వ్యక్తి కొద్ది రోజుల క్రితం మరణించాడు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారి కుటుంబానికి మిత్ర ఫౌండేషన్ తరపున 5000/- రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మిత్ర ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం అయినా ఫరీద్ కు కండ్లు లేకున్నా కురాన్ అవలీలగా చదవడం జరిగేదని వారు చాలా నిరుపేదలని బాత్రూంలో జారిపడి తలకు బలమైన గాయం కావడంతో ఉస్మానియా హాస్పిటల్ లో వైద్యం పొందుతూ చనిపోవడంతో ఆ విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ బృందం సభ్యులు అట్టి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఎలాంటి అవసరమైన మేము ఉంటామని మిత్ర ఫౌండేషన్ తరపున ఫరీద్ కుటుంబ సభ్యులకు 5000 రూపాయలను ఇవ్వడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ విజయం ఖాయం శేరిపల్లి లక్ష్మణ్ గౌడ్



**గజ్వేల్ ఫిబ్రవరి 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

రాబోయే స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్వేల్ మండలం బెజుగామ గ్రామానికి చెందిన శేరిపల్లి లక్ష్మణ్ గౌడ్ అన్నారు ఆదివారం శేరిపల్లి లక్ష్మణ్ గౌడ్ జన్మదినం సందర్భంగా వారి అభిమానులు స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న లక్ష్మణ్ గౌడ్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని లక్ష్మణ్ గౌడ్ అభిమానులు ఆకాంక్షించారు, సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో శేరిపల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకత మొదలైందని, రాబోయే స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు కేటాయింపులు తక్కువగా ఉండడం భావ్యం కాదని బిజెపి తెలంగాణకు చేసింది ఏమీ లేదని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జయ కేతనం ఎగురవేస్తుందని అన్నారు.

# క్రీడలు శారీరక మానసిక ప్రశాంతతకు దోహద పడతాయి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 02( మన వార్త ప్రతినిధి):**

క్రీడలు శారీరక మానసిక కు దోహద పడతాయని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆర్ ఆర్ క్రికెట్ టోర్నీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటల పోటీలను ప్రణవ్ ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్న ప్రణవ్ టాస్ వేసి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కాసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఇంటర్నెట్ కు దూరంగా మైదానానికి దగ్గరగా ఉ ంటే ఆరోగ్యం బాగుంటుందని ఆరోగ్యం బాగుంటే ఏదైనా సాధించవచ్చునని క్రీడలను తాను ఎప్పుడు ప్రోత్సహిస్తానని క్రీడల పట్ల తనకు మక్కువ ఎక్కువ అని చెప్పారు. చదువుతోపాటు క్రీడారంగంలో ప్రతిభ కనబరిచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఆర్. కప్ నిర్వాహకులు రాజు,సతీష్,జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ నాయకులు, సాయిని రవి, గుడెపు సరంగ పాణి, పూదరి రేణుకా శివ గౌడ్ ,మార్కెట్ వైస్ చైర్మన్ ఏర్రం సతీష్ రెడ్డి, దొడ్డే సదానందం, అనిల్,తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బాల వికాస సేవలు అభినందనీయం..

**-వికాస బాలల పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 02( మన వార్త ప్రతినిధి):** బాలక్క ఆశయు సాధనలో కలిసి పయనిద్దామని,బాల వికాస సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో వికాస(అనాధ) బాలల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వికాస బాలల పుట్టినరోజు వేడుకలకు ప్రణవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు బాల వికాస కోఆర్డినేటర్లు సభ్యులు కోలాట నృత్యాలతో పూలు చల్లుతూ బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రణవ్ కేక్ కట్ చేసి బాల వికాస పిల్లలకు తినిపించారు. బాలవికాస పిల్లలు తమ అనుభవాలను, తమ తల్లిదండ్రులు క్షణిక ఆవేశంలో ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల ఎంతో ఇబ్బందులు పడుతున్నామని బాల వికాస పిల్లలు వారి అనుభవాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని అన్నారు. వికాస బాలల పుట్టినరోజు వేడుకలకు హాజరు కావడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. కాలుష్యం పెరిగిపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని దానిని నివారించడానికి ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ నిషేధించాలని బాల వికాస పేరుతో బట్ట బ్యాగులు తయారు చేయించి అందరికీ అందజేయాలని వికాస బాలలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. వికాస బాలలకు అందరూ తన వంతు సహాయ సహకారాలు ప్రేమ అభిమానాలు అందించాలని ఆయన సూచించారు. వికాస బాలల పుట్టినరోజుకు తమ తమ పనులు విడిచిపెట్టుకొని ఇంత పెద్ద మొత్తంలో హాజరైన బాల వికాస తల్లులకు అభినందనలు తెలియజేశారు. కేక్ కట్ చేసి వికాస పిల్లలకు తినిపించి వారి ఉదార స్వభావాన్ని ప్రేమను చాటుకున్నారు. బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ 8 రాష్ట్రాలలో 7000 మంది సభ్యులతో విస్తరించి సేవలందించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస, సభ్యులు వికాస బాలలు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు స్వేచ్ఛ కరువు



**-పదేళ్ల కేసీఆర్ పాలనలో అర్హులకు ఇండ్లు ఇవ్వడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం..**

**గజ్వేల్ ఫిబ్రవరి 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం గజ్వేల్ లో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామ సభల నిర్వహణ దేవుడెరుగని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ప్రజకు స్వేచ్ఛ కరువైందని, ప్రశ్నించిన ప్రతి ఒక్కరిని జైలుకు పంపిన చరిత్ర బిఆర్ఎస్ కు దక్కిందని, ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ప్రభుత్వం అపహాస్యం చేసిందని, రైతులకు బేడీలు వేసిన ఘన చరిత్రను బిఆర్ఎస్ ప్రభుత్వం మూట కట్టుకుందని కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి విమర్శలు చేశారు. ప్రజపాలనలో రేవంత్ సర్కారు ప్రజల వద్దకే పాలనను చేరువ చేసే ఉద్దేశ్యంతో గ్రామసభలు నిర్వహిస్తుంటే ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు దానిని అడ్డుకుంటున్నారని సుఖేందర్ రెడ్డీ ఆగ్రహం వ్యక్తంచేశారు ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ది చేకూరడం బిఆర్ఎస్ నాయకులకు ఇష్టం లేనట్టుందన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలన్నీ బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చుకున్న చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానికి వర్తిస్తుందని అన్నారు. ప్రజల సమక్షంలోనే లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేయడం ద్వారా అసలైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందన్నారు.

# నీతి అయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా అవగాహన కార్యక్రమం




**కన్నాయిగూడెం ఫిబ్రవరి 2 మనవార్త**

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న బంగారుపల్లి,పాలాయగూడెం, గోత్తి కోయగూడెలలో గల ఆదివాసీ మహిళల కోసం యువతరం యూత్ అసోసియేషన్ సహకారంతో బాటిల్ గార్డ్ బేస్డ్ హ్యాండ్ క్రాఫ్ట్ పై ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ ట్రైనింగ్‌హాలో బాటిల్ గాడ్స్ వాటిని ఎలా శుభ్రపరచాలి,దానిపై డిజైన్స్ ఎలా రూపొందించుకోవాలి, దానిపై ఆర్ట్ ఎలా వేయాలి, అనే విషయాలనుహా ట్రైనింగ్ లో కిరణ్ రిసోర్స్ పర్సన్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికంగా లభించే వస్తువులు, ముఖ్యంగా సొరకాయ బుర్రలపై ఆదివాసీ కళా పెయింటింగ్స్,వాటితో అలంకార వస్తువుల తయారీ పద్ధతులపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. సొరకాయ బుర్రలపై పటిష్టమైన డిజైన్లు రూపొందించడం,వాటి ద్వారా ప్రాచీన గిరిజన కళలను ప్రోత్సహించడం,అలాగే ఆ వస్తువులను ఆకర్షణీయమైన అలంకార వస్తువులుగా మార్చే పద్ధతులను వివరంగా రిసోర్స్ పర్సన్ కిరణ్ చెప్పారు. ఈ శిక్షణతోపాటు, మహిళలకు తమ తయారీ సరుకుల మార్కెటింగ్ విధానాలు గురించి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మహిళా స్వయం సహకార సంఘాలను ఉపయోగించి ఈ హస్తకళ ఉత్పత్తులను మార్కెట్‌కు చేరవేయడం ఎలా అనేది వివరించబడింది. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయడానికి అవకాశముంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేక అవగాహన,శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం నీతి అయోగ్ కోఆర్డినేటర్ రవీష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను ప్రోత్సహించారు. పాల్గొన్న మహిళలు ఈ శిక్షణ ద్వారా తమ జీవనోపాధిని మెరుగుపరచడానికి ఉపయోగకరమైన విజ్ఞానాన్ని పొందారని చెప్పుకున్నారు. ఈ ట్రైనింగ్ ద్వారా ఆదివాసి మహిళలకు వాళ్ళ ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతుంది అని యూత్ అధ్యక్షుడు పెండ్యాల దశరథం చెప్పారు.

# న్యూ శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమాన్ శంకుస్థాపన



**- ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి...**

**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి, ఫిబ్రవరి2, మనవార్త.**

ఉప్పల్ డివిజన్ లోని న్యూ శాంతి నగర్ కాలనీ కమాన్(ముఖద్వారం)కు ఆదివారం భూమి పూజ జరిగింది. భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీలవాసుల సమక్షంలో కమాన్ శంకుస్థాపన(భూమి పూజ)వైభవంగా జరిగింది. న్యూ శాంతి నగర్ లోని శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయం ముఖద్వారం నిర్మాణానికి 10లక్షల రూపాయలు విరాళం అందించిన బియ్య లింగయ్య కుటుంబ సభ్యులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యూ శాంతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పబ్బతి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు మన్నే సిద్ది రాములు,జనరల్ సెక్రెటరీ బాదే ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నడిపూడి భాస్కర్, కొండం రావేందర్ రెడ్డి,తన్నేరు కొండల్ రావు,ముఖ్య సలహాదారులు కావాలి శ్రీనివాస్,లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవి రెడ్డి, సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ బచ్చు నర్సింహా, ఆర్గనైజర్ సెక్రటరీ సంబరం శివ కుమార్,గువ్వల భరత్ కుమార్, అంబటి సందీప్,గాలేగోని అజయ్, కోశాధికారి చిన్నరాజు ప్రేమ్ కుమార్, పబ్బతి పుష్పలత, చంద్ర కళ, మంజుల, వెంకట్ లక్ష్మి, మల్లమ్మ, రజితమ్మ, సోము బాలమణి,ఈగ ఆంజనేయులు,ఈగ రాజేష్, ప్రశాంత్,శివ తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎల్ఏ సభ్యులకు ఘన సన్మానం..



**- నూతనంగా ఎన్నికైన టిపిటిఎల్ఏ అధ్యక్షుడు రహమాన్ ఖాన్..**

**జమ్మికుంట, ఫిబ్రవరి 02( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ డివిజన్ ప్రాంతంలో కరోనా సమయంలో 2020 సంవత్సరంలో ప్రైవేటు టీచర్స్ మరియు లెక్చరర్స్ వారి సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన టి పి టి ఎల్ ఎ ( తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ )అనే సంఘం మొదట 40 మంది సభ్యులతో ప్రారంభమై నేడు 570 మంది సభ్యులకు చేరుకొని ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నటువంటి సంఘంగా గుర్తించబడింది. గత ఆదివారం జరిగినటువంటి ఎన్నికల్లో సంఘ అధ్యక్షులుగా రహమాన్ ఖాన్ భారీ మెజారిటీతో గెలుపొందారు. దీనికి సంబంధించి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జమ్మికుంట లోని స్థానిక పివిఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ముఖ్యంగా టిపిటిఎల్ఏ అధ్యక్షులుగా రహమాన్, ఉపాధ్యక్షులుగా శ్రీధర్ రెడ్డి, రాజేందర్, సతీష్, ప్రధాన కార్యదర్శిగా సదయ్య, రాజశేఖర్, కోశాధికారిగా ఆకుల పద్మ,మీడియా కన్వీనర్ గా మహమ్మద్ అంకూస్, సలహాదారుగా కిషన్ తో పాటు ప్రతి పాఠశాల నుండి ఒక్కొక్కరిని ఎగ్జిక్యూటివ్ బాడీలోకి తీసుకోవడం జరిగింది. వీరందరి చేత టిపిటిఎల్ ఏ ఎలక్షన్ కమిటీ చైర్మన్ గా వ్యవహరించిన డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన టిపిటిఎల్ఏ అధ్యక్షుడు రహమాన్ మాట్లాడుతూ సంఘ సభ్యుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని, అందరికీ హెల్త్ కార్డులు, హెల్త్ ఇన్సూరెన్సులు, పిఎఫ్ లు కట్టించేలా ప్రయత్నం చేస్తానని సంఘాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేలా కృషి చేస్తానని మీరందరూ నాపై అభిమానంతో నన్ను ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించినందుకు మీ అందరికీ రుణపడి ఉంటానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు ముసిపట్ల తిరుపతిరెడ్డి, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ఎలక్షన్ కమిటీ సభ్యులు, టిపిటిఎల్ఏ మాజీ అధ్యక్షులు రామ్ రెడ్డి, హుజురాబాద్ కాకతీయ కాలేజీ చైర్మన్ వేణుమాధవ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయురాలు జెట్టి రాధా రాజేశం ఉద్యోగ విరమణ ఆత్మీయ సభ...



**జమ్మికుంట , ఫిబ్రవరి2(మనవార్త** )కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో భాగంగా పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం ఇందుర్తి గ్రామంలో లోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయురాలు జెట్టి రాధా రాజేశం పదవి విరమణ ఆత్మీయ సభ ఆదివారం జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. జెట్టి రాధా రాజేశములను తోటి ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘం నాయకులు, మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ జానయ్య మాట్లాడుతూ జెట్టి రాధా ఉపాధ్యాయుల వృత్తిలో ఉండి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని చదువుకున్న కాలం నుండే మంచి క్రమశిక్షణతో ఉండేది అన్నారు. మేము రాధ తో కలిసి చదువుకున్న వాళ్ళమని ఆమె అంటే ఎంతో గౌరవం ఉందన్నారు. ప్రొఫెసర్ గా కాకుండా చిన్ననాటి మిత్రురాలు రాధా రిటైర్మెంట్ అవుతుందని అందరం కలుసుకుంటామనే ఉద్దేశంతో రావడం జరిగిందన్నారు. పి ఆర్ టి యు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయురాలు రాధా మల్లేశం రిటైర్మెంట్ అవ్వడం చిన్ననాటి మిత్రులందరిని కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయురాలు రాధా రాజేశం ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులకు మంచి నడవడికను అందించారని, ఉన్నతంగా పనిచేశారని ఉపాధ్యాయ యూనియన్ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేసేది అన్నారు. రాబోయే కాలంలో యూనియన్ కు ఇలాగే సేవలందించాలని ఆయన కోరారు. రిటైర్మెంట్ తర్వాత ప్రజాసేవకు సమయం కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మిడిదొడ్డి సమ్మయ్య, సుధాకర్, సంఘ నాయకులు, ప్రముఖులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.